11-12-1992 శుక్రవారం 10 పేజీలు సంపుటి : 63 సంచిక :50 విడిప్రతి : రు. 2.00

# జమీన్ రైతు

స్థాపకుడు : నెల్లూరు వెంకటరామానాయుడు




# నెల్లూరు ముస్లింల నిగ్రహం అపూర్వం!

నెల్లూరు పుణ్యం చేసుకున్నది. అయోధ్య అరాచకత్వపు విషవాయువుల ప్రభావం తనపై ఏమాత్రం పడకుండా తప్పించుకున్నది. దేశమంతా అశాంతి తాండవించినా నెల్లూరులో మాత్రం ఈ నాలుగు రోజులూ ప్రశాంతత పరిఢవిల్లింది. జిల్లా అధికారులు ముందు జాగ్రత్తతోనో, అతి జాగురూకతతోనో విధించిన కర్ఫ్యూ వల్ల నెల్లూరు నిత్యమూ వార్తల కెక్కిందికాని, లేకుంటే అంతమాత్రం సందడి వుండేది కాదు.

దేశ విభజన నాటి పరిస్థితులు, అప్పుడు నెల్లూరులో జరిగిన ఘోర దురంతాలు, దారుణమారణ కాండ, ఉద్రిక్త పరిస్థితులు తెలిసినవారు బాబ్రీమసీదు కూలిపోయిందన్న వార్త వినగానే భయపడి పోయారు. ఎటువంటి

ఆదివారం (6తేది) మధ్యాహ్నానికే అయోధ్యలో బాబ్రీమసీదు కూలి పోయిందన్న వార్తలు విన్పడ్డాయి. డిష్‌యాంటెన్నాల పుణ్యమా అని సాయంత్రానికి బిబిసి టివిలో ప్రత్యక్షంగా ఆ దృశ్యాలు చూశారు. రాత్రికి టివిలో ప్రధాని ప్రసంగంతో పరిస్థితి తేటతెల్లమై పోయింది. గ్రామీణ ప్రజలూ వాస్తవాలు తెలుసుకున్నారు. ఆ రాత్రి నెల్లూరు జిల్లాలో ఎక్కడా ఏ కదలికా లేదు.

సోమవారం (7తేది) ఉదయానికి సందడి మొదలైంది. టౌన్‌లు, పల్లెలనే తేడాలేకుండా ప్రతిచోటా జనం గుంపులు గుంపులుగా చేరి చర్చించుకోవడం కన్పించింది. అందరి ముఖాలలోనూ ఉద్విగ్న భావాలు తొణికిసలాడాయి. ఉదయం పదిగంటల టపమని మూతపడిపోయాయి. బంగారంగల్లవారూ షట్టర్లు దించేశారు. కాని ఒక జ్యూయలర్స్ షాపుమాత్రం మూతపడలేదు. ప్రదర్శన జరుపుతున్న వారు దానినీ మూయమని అడిగారు. కాని ఆ అంగడి యజమాని విన్పించుకోలేదు.

> దేశమంతా
> అశాంతి
> మయమైనా
> నెల్లూరులో
> ప్రశాంతత
> పరిఢవిల్లింది!

ఘర్షణ జరిగింది. రెండు ప్రక్కల నుంచీ రాళ్లుపడ్డాయి. అంగడి ఓనర్‌కు తలపై గాయం తగిలింది. పోలీసులు పరుగు పరుగున వచ్చి సర్దేశారు. ఈ సంఘటన వార్త దావానలంవలె వ్యాపించింది. నెల్లూరు టౌన్‌లో అప్రకటిత బంద్ వాతావరణం ఏర్పడింది. పోలీసులే వీధి వీధి తిరిగి అంగళ్లు మూయమని ప్రకటించారు. ఈ ఘటనకు ప్రతీకారంగా

ఎక్కడచూసినా పోలీసులే! జీపులు రివ్వురివ్వున చక్కర్లు కొట్టాయి. ఉద్రిక్తత వుంటుందనుకున్న ప్రాంతాలన్నింటిలో పోలీసు పికెటింగ్‌లు ఏర్పాటుచేశారు. జెండావీధి, రంగనాయకుల పేటలలో నాలుగిళ్లకొక కానిస్టేబిల్ కాపలాగా నిలబడ్డారు. అన్ని దేవాలయాలు, మసీదుల దగ్గర బందోబస్తు ఏర్పాటైంది. సాయంత్రానికి కలెక్టర్‌గారు 144 సెక్షన్ నిషేధాజ్ఞలు విధించారు. పోలీసులదిక వీరవిహారమే. చేతి దురద, నోటి జిల తీర్చుకొని చాలా కాలమైందేమో - రోడ్డులో పోయేవారిని నోటినిండా తిరుతూ, లాఠీ కర్రలు విసురుతూ హడలగొట్టించేశారు. బస్టాండుల్లో దూరి బీభత్సం సృష్టించారు. జనాన్ని తరుముకున్నారు. చీకటి పడేసమయానికి కర్ఫ్యూ విధించారట- 7గంటలయ్యే సరికి వీధులు నిర్మానుష్యం. చూద్దామన్నా మనిషి కన్పించలేదు. ఆ రాత్రి అట్లా తెల్లవారింది. ఎస్‌పి శ్రీకృష్ణప్రసాద్, కలెక్టర్ శ్రీఎం. సాంబశివరావు, జాయింట్ కలెక్టర్ శ్రీ సతీష్ చంద్ర తదితర అధికారులంతా టౌన్‌లో పర్యటించి, భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు.

8తేది ఉదయం మిత్ర పక్షాలు బంద్ ప్రకటించాయి. కర్ఫ్యూ అమలులో వుండటంతో బంద్ దానంతట అదే విజయవంతమైంది. ఆరోజూ పోలీసుల బెదర తప్పలేదు. వీధిలోకి వచ్చినవారిని వచ్చినట్లు తరిమికొట్టారు. కొత్తగా రిక్రూట్ అయిన కానిస్టేబిళ్లట- వారికి "మాచెడ్డ సర్దా"గా వుండింది- లాటీలు విసరడం! వెంకటేశ్వరపురం కూడలిలో ఈనాడు



కర్ఫ్యూ పుణ్యాన జనం లేక బావురుమంటున్న నెల్లూరు ట్రంకురోడ్డు



కనరదానికి మనుషులెవ్వరూ దొరకక గాంధీ బొమ్మ వద్ద పశువులపై లాఠీ ప్రతాపం ప్రదర్శిస్తున్న వేదీ హోంగార్డు

# కర్ఫ్యూ కట్టడితో అల్లాడి పోయారు

విపత్కర పరిణామాలు చూడవలసి వుంటుందోనని హడలిపోయారు. కాని అదృష్టం - ఏ విపత్తూ ఏర్పడకుండానే పరిస్థితి సద్దుమణిగింది.

సమయంలో జెండావీధి ప్రాంతంనుంచి కొందరు యువకులు ప్రదర్శనగా బయల్దేరారు. వారిని చూడగానే చిన్నబజారు లోని అంగళ్లన్నీ టప

రాధాహాల్ వీధిలో (జొన్నలగడ్డవారి వీధి) ఒక అంగడిపై దాడి జరగబోయిందట- పోలీసులు దాన్ని నివారించారు. వీటితో పెత్తనం పోలీసు చేతికిపోయింది.

అది ఎవరికీ తెలియదు. మైకుల్లో ప్రకటన అందరి చెవుల్లో పడలేదు. ఈలోగానే పోలీసులు స్వైరవిహారం చేయడంతో జనం బిత్తర పోయారు. రాత్రి

విలేఖరి పిరాజీను, మరొక విలేఖరిని పోలీసులు వాపచితక దన్నారు. పోలీసు దుందుడుకు తనానికి నిదర్శనమీ సంఘటన. వారిద్దరి దగ్గర కర్ఫ్యూ పాస్‌లున్నాయి. పోలీసులు వాటిని చెక్ చేసి, దారివదిలారు. తిరిగి అదే దారిలో వచ్చేటప్పుడు అదే పోలీసులు అడ్డగించి ప్రశ్నలు వేశారట. ఇద్దరిమధ్య చిన్న వాగ్వివాదం జరిగింది. పోలీసులు రెచ్చిపోయి లాఠీలతో జులుంచూపించారు. టౌన్‌ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ ఖయ్యూం అక్కడే వుండి కూడా ఈ దౌర్జన్యం జరగడంతో ఇదేదో కావాలని చేసిన పనని అనుమానించవలసి వస్తున్నది. ఆమధ్య ఆర్‌టిసి బస్టాండ్‌లో జరిగిన కాల్పుల సంఘటనలో పోలీసుకు వ్యతిరేకంగా పిరాజీ సాక్ష్యం చెప్పారట. అది మనసులో పెట్టుకొని కక్ష తీర్చుకున్నట్లున్నారు.

దీని తర్వాత కొద్దిసేపటికే ఎద్దుల రేవు సంఘం ట్రస్టీవద్ద తెలుగు దేశం నాయకుడు శ్రీసోమిరెడ్డి చంద్ర మోహనరెడ్డికి దేహశుద్ధి జరిగింది. కలెక్టర్

కొరవ 9 పేజిలో




ఒంటరిగా మిగిలిపోయిన నెహ్రూగారికి తోడుగా నిల్చున్న కానిస్టేబిల్ – మద్రాసు బస్టాండు దగ్గర నిర్మానుష్య పరిస్థితి!

## నెల్లూరు నలుచెరగుల్లో
### విలక్షణుడు

### కర్ఫ్యూ ఇంకా కొనసాగుతుంది

ఈ రోజు (11 తేది) రాత్రికి కూడా కర్ఫ్యూ అమలు చేయబోతున్నామని కలెక్టర్ శ్రీ సాంబశివరావు ప్రకటించారు. రేపటి సంగతి రేపు తెల్లుతారట.

మొదటి రెండు, మూడు రోజులు జనం ఓపిక పట్టారు; అధికారుల జాగ్రత్తను అర్థం చేసుకొని ప్రవర్తించారు. ఇంక జనానికి ఓపిక లేదు; విసుగెత్తి పోయివున్నారు. దీన్ని ఇంకా పొడిగించడం అవసరమా? నిజంగా అటువంటి పరిస్థితులు నెలకొని వున్నాయా? కలెక్టర్ గారేమో తన దగ్గర స్పష్టమైన ఆధారాలున్నాయని, అవకాశం దొరికితే అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నాలు జరుపుతున్నట్లు సమాచార మందుతున్నదని చెప్తున్నారు. ఎస్‌పి గారూ - అదే తరహాలో మాట్లాడుతున్నారు.

పేనా, కాగితం చేతిలో వున్నవారు ఆ విధంగా భావిస్తే వారు లేమి చేయగలరు- భరించడం తప్పు!

### శాంతి యాత్రకు అనుమతి నిరాకరణ

11 తేది ఉదయం నెల్లూరులో శాంతి ప్రదర్శన నిర్వహించాలని కాంగ్రెస్‌తో సహా అన్ని రాజకీయ పార్టీలు తలపెట్టాయి. కాని అధికారులు అందుకు అనుమతి ఇవ్వలేదు. 9 తేది సమావేశంలో కలెక్టర్ సరేనన్నారు; కాని ఇప్పుడు వద్దంటున్నారు. రాజకీయ పార్టీలకు ఏదో ఒక కార్యక్రమం లేకుంటే తోచదు. పాపం వారి సరదానెందుకంటి చెడగొట్టడం - కలెక్టర్ గారూ!

### పసల పెంచలయ్య పర్యటన

సమాచార మంత్రి శ్రీ పసల పెంచలయ్య మంత్రయ్యాక ముచ్చటగా మూడవ సారి మొన్న 5 తేది నెల్లూరు పర్యటన కొచ్చారు. ఆ రోజు ఉదయం గూడూరులో కార్యక్రమాలు, ఎనిమిది ఇళ్ల కాలనీలకు శంకుస్థాపించి, ఒక కాలనీకి గృహప్రవేశం జరిపారు. కార్మిక మంత్రి శ్రీ పి. జనార్దన రెడ్డి కూడా పాల్గొన్నారీ కార్యక్రమాలలో. సాయంత్రం పెద్ద వంజివాకలో బహిరంగ సభ; శ్రీ మతి నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ, శ్రీ వేమారెడ్డి రామచంద్రారెడ్డి, పట్రా ప్రకాశరావు తదితరులంతా మాట్లాడారు.

6 తేది గూడూరు టౌన్‌లో రోటరీ క్లబ్ ఏర్పాటు చేసిన ఎగుమతుల సెమినార్, టౌన్ కాంగ్రెస్ కమిటి సన్మానం. సాయంత్రం నెల్లూరులో అంబేద్కర్ వర్థంతి సభ; పోస్టల్ ఎంప్లాయిస్ యూనియన్ సమావేశం. రాత్రికి మళ్లీ శ్రీహరికోట వెళ్లి యానాదులకు ఆవు దూడలు పంచిపెట్టారు. 7 తేది అక్కంపేటలో ఒక ఫ్యాక్టరీకి, తడలో బటిబకి శంకుస్థాపించారు. ఈ బటిబని కోటి 54 లక్షల ఖర్చుతో నిర్మిస్తున్నారట. కరసేవ కల్లోలం వల్ల 8 తేది కార్యక్రమాలు రద్దయినాయి. 9 తేది వయా తిరుపతి, హైదరాబాదు వెళ్లారు.

### ఆంధ్రా బ్యాంకు వార్తలో అతి పెద్ద పొరపాటు

గతవారం ఆంధ్రాబ్యాంకు అభినందన సభ వార్తలో పెద్ద పొరపాటు జరిగింది. బ్యాంకు డైరక్టరుగా నెల్లూరు మెయిన్ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ శ్రీ వై. చంద్రహాస రెడ్డి బ్యాంకు డైరక్టర్‌గా నియమితులై నారని వ్రాశాము. అదితపు శా డైరక్టర్‌గా నియమితులైనది శ్రీ వి. కోటీశ్వర రావు. చంద్రహాస రెడ్డి ఆ అభినందన సభను అధ్యక్షించారు. జరిగిన పొరపాటుకు చింతిస్తున్నాము.

### రాజ్యలక్ష్మమ్మ పరామర్శ

వెంకటగిరి సమీపంలోని గడ్డేరు వాగు వరద బాధితులను శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ 4 తేది పరామర్శించి, చీరలు దుప్పట్లు పంచి పెట్టారు. ఆలస్యంగా పరామర్శకు వచ్చినందుకు క్షమాపణలు చెప్పారు.

### తడలో విజిలెన్స్ డిఐజి

విజిలెన్స్ విభాగం డిఐజి శ్రీ మురళీధర రెడ్డి 3 తేది తడ సందర్శించారు. సత్యవేడు, భీముల వారిపాళెం, బత్తులపల్లం గ్రామాల మీదుగా మద్రాసుకు స్మగ్లర్లు లారీలు నడిపే అడ్డదారులు చూశారు.

### జర్నలిస్టుల నిరసన

నెల్లూరు టౌన్ ఈనాడు రిపోర్టర్ శ్రీ సిరాజ్ పై పోలీసులు జరిపిన అమానుష దాడికి పాత్రికేయ సంఘం నిరసన తెల్పింది. కలెక్టరు, ఎస్‌పిలతో పాటు ముఖ్యమంత్రికి కూడా వినతి పత్రాలు పంపారు.

సిరాజ్‌ది ఊదితే గాలికి ఎగిరి పోయే దృఢ కాయం. అన్ని పోలీసు దెబ్బలను ఎట్లా భరించాడో పాపం!

### లాభాల్లో కోవూరు చక్కెర ఫ్యాక్టరీ

కోవూరు సహకార చక్కెర ఫ్యాక్టరీ ఈ ఆర్థిక సంవత్సరంలో లాభాల బాట పయనించ గలదని ఫ్యాక్టరీ ఛైర్మన్ శ్రీ సామంతు సుబ్బారెడ్డి ఆశపడుతున్నారు. 92,93 సీజన్‌కు సంబంధించి 5 తేది క్రషింగ్ ప్రారంభించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఐ.ఎఫ్.సి.ఐ. ద్వారా వివిధ ఆర్థిక సంస్థలకు ఫ్యాక్టరీ బకాయి పడిన 35 లక్షల రూపాయల రుణాన్ని తీర్చివేయ గలమని; అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి ఫ్యాక్టరీ వున్న 2 కోట్ల బాకీని వడ్డీతో సహా ఈక్విటీ షేర్ల క్రింద బదలాయించడంతో సమస్య తీరిందని, ఇది గాక మరో కోటి రూపాయల బకాయికి గాను మూడున్నర కోట్ల విలువజేసే చక్కెర నిల్వ వున్నందున పరిస్థితి చక్కబడుతుందని చెప్పారు. ఈ క్రషింగ్ సీజన్‌కు గాను 50 లక్షలు ఖర్చు పెట్టి క్రషింగ్ సామర్థ్యాన్ని 1500 టన్నుల నుండి 1750 టన్నులకు పెంచారట.

### నెల్లూరు బజారు

| | | |
|---|---|---|
| మొలగొలుకులు | | |
| | 9672 | 3,600/- |
| | 9674 | 3,800/- |
| సున్నాలు | | 2,900/- |
| బియ్యం (70 Kg) బస్తా | | 550/- |


**పంచాంగం క్యాలెండర్లు**

అందంగా, అతి తక్కువ ధరకు ఆఫ్‌సెట్ ప్రింటింగ్‌తో సకాలంలో అందజేస్తాం సంప్రదించండి

**శివరాం ఆఫ్‌సెట్ ప్రింటర్స్**

విజయగోపాలపురం, నెల్లూరు - 524 002.
ఫోన్లు: 28029, 25929, రెసి: 29661

పప్పులవీధిలోని మా ప్రెస్‌ను విజయగోపాలపురంలోని శివరాం ఆఫ్‌సెట్ ప్రింటర్స్‌కు మార్చాము గమనించ ప్రార్థన.

వంట గ్యాస్ కొరత బుక్ చేసిన ఎంతో కాలానికి గాని సిలిండర్ లభించడం లేదు. ఈ బాధ ఇక అవసరం లేదు.

మీరు బుక్ చేసిన వెంటనే నేరుగా సిలిండర్ తీసుకోవచ్చు.

అన్ని వంట గ్యాసుల మాదిరే ఇది కూడా (LPG 34) LPG గ్యాస్.

ఆర్థిక స్థోమత, ఉత్సాహం ఆసక్తి వున్నవారు నెల్లూరు జిల్లాలోని మండలాల వారీగా **డీలర్ షిప్‌ల** కొరకు నెల్లూరు జిల్లా డిస్ట్రిబ్యూటర్స్ శ్రీ సాయినాథ్ ఎంటర్ ప్రైజస్ నెల్లూరు వారిని సంప్రదించండి.

**హ్యాండీ గ్యాస్**

Handigas
The portable energy




* గృహోపయోగమునకు ,పరిశ్రమలు, వ్యాపారులు, మీకు కావలసిన సిలిండర్‌లు వెంటనే ఖరీదు చేయండి.
* I.S.I. మార్క్ గ్యాస్ సిలిండర్
* చీఫ్ కంట్రోలర్ ఆఫ్ ఎక్స్‌ప్లోజివ్స్ వారిచే ఆమోదించ బడినది.
* ఖాళీ సిలిండర్ ఇచ్చి నేరుగా నిండు సిలిండరు తీసుకొని వెళ్లవచ్చు.

నెల్లూరు జిల్లా ఆథరైజ్డ్ డిస్ట్రిబ్యూటర్స్

**శ్రీ సాయినాథ్ ఎంటర్ ప్రైజస్**

16/352, స్వాగత్ కాంప్లెక్స్ - జవహర్‌లాల్ నెహ్రూ రోడ్
మద్రాసు బస్టాండు దగ్గర – నెల్లూరు - 3., ఫోన్: 27198

ఇప్పటి వరకు ఇచ్చిన డిస్ట్రిబ్యూటర్ షిప్స్.

1] నెల్లూరు మండలం: సింధు గ్యాస్ ఏజెన్సీస్, విజయ ఫిల్లింగ్ స్టేషన్ ఎదురుగా ఆర్‌కెటి పెట్రోలు బంక్ వద్ద, బోసు బొమ్మ దగ్గర. 2] కోవూరు: శ్రీనివాస గ్యాస్ ఏజెన్సీ. 3] కావలి: డా. వెంకటసుబ్బయ్య & సన్స్. 4] కొడవలూరు: దివ్యతేజ గ్యాస్. 5] వింజమూరు: చంద్రా గ్యాస్ ఏజెన్సీ. 6] చిట్రగుంట: సాయిరామ్ గ్యాస్ ఏజెన్సీ. 7] అల్లూరు: డి.వి. బ్రహ్మానంద రావు. 8] ఆత్మకూరు: శ్రీమతి సాయిలక్ష్మి. 9] గూడూరు: సివిజి గ్యాస్ ఏజెన్సీ. 10] నాయుడుపేట: సివిజి గ్యాస్ ఏజెన్సీస్

## జనవాణి

8 పేజి కొనసా

గొన్నారు. అప్పట్లో రంగస్వామి గారు ఉద్యోగ విరమణానంతరం మద్రాసు టి.నగర్‌లో వెంకట నారాయణ రోడ్డు ప్రక్కన వుంటున్న ఋంటికి పట్టాభిరామిరెడ్డి గారు నన్ను తీసుకొని పోయి విశ్రయమనగతంలో రంగస్వామి గారిచే సంతకం చేయించుకొన్నారు. అందువల్ల జయలలిత ఎవరో నాకు ఖచ్చితంగా తెలుసు. ఆమె గూడూరుకు చెందినది కాదు. నెల్లూరుకు చెందినది.

- కాకాణి రమణారెడ్డి

బెంగుళూరు

### ఎవరు చెయ్యమన్నారు?

నెల్లూరు టౌన్ వేదాయపాళెం, జర్నలిస్ట్ కాలనీ, చంద్రమౌళి నగర్, సావిత్రి నగర్ ప్రాంతంలో ప్రతి రోజూ ఎవరో ఇద్దరు ముగ్గురు కలిసి అయ్యప్ప పూజలకని, గంధం వేస్తున్నామని కొందరు ముస్లిములు, కుష్టురోగుల కోసమని సాల్వేషన్ ఆర్మీ క్రిస్టియన్లు, వెంకయ్య స్వామి భక్తప్రీతి భోజనాలకని, బ్రహ్మణులకని రకరకాలుగా ఇండ్లకు వచ్చి డబ్బు సహాయం చేయమని ప్రాణం తీస్తున్నారు. మొగవాళ్లుంటే కొంచెం గట్టిగా మాట్లాడితే పోతున్నారు. ఆడవాళ్లైతే ఇచ్చేదాకా పోకుండా మొండికేస్తున్నారు. ఎవరు చెయ్యమన్నారు ఈ కార్యక్రమాల్ని? వారికి చెయ్యాలని అంత భక్తి, మానవా సేవ మక్కువైతే వాళ్లే స్వంతంగా ఖర్చుపెట్టుకొని చెయ్యవచ్చుగాని, ఈ దండగాలేమిటి? దౌర్జన్యాలేమిటి. ఈ కార్యక్రమాల్ని అరికట్టే అధికారులెవ్వరో కొంచెం గమనించండి.

- వనమాలి

నెల్లూరు

### సహాయం చేసి సలహా ఇవ్వండి

ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రిక సెప్టెంబర్ 23 తేది సంచికలో వరదబాధితులకు సహాయం చేయాలని ప్రధానిని కోరుతూ ఒక ప్రకటన చేసింది. మానవతా ధర్మంతో ఆ ప్రకటనను హర్షించాల్సిందే. కాని గత పదేళ్లుగా కావలి ఇండియన్ ఎక్స్‌ప్రెస్ విలేఖరిగా వుంటున్న రామమోహన్ రావు దుండగుల చేతిలో ఇటీవల హత్యాయత్నానికి గురై, చావు బ్రతుకులతో పోరాడుతూ ఇంకా ఆసుపత్రిలోనే ఉన్నారు. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ యాజమాన్యం దృష్టికి ఈ దుర్ఘటన రాలేదేమో పాపం. ఆయనకు ఏ సహాయమూ అందించలేదు; తమ వుద్యోగి ఆపదలో వుంటే ఆదుకోలేని ఎక్స్‌ప్రెస్ యాజమాన్యం ఇంకొకరికి సలహా ఇవ్వడం ఎబ్బెట్టుగా లేదా?

— బి. కొండయ్య

కావలి

### సెక్యులరిజానికి సమాధి కట్టారు

రాజ్యాంగం, న్యాయవవస్థలను పరిహసిస్తూ సెక్యులరిజానికి సర్వమూ నదిలో సమాధి కట్టాయి మత తత్వ శక్తులు. కేంద్ర ప్రభుత్వం మసీదు కూల్చివేతలో రాష్ట్ర ప్రభుత్వం పై నెపంపెట్టి శ్రీ పి.వి. నరసింహారావు ప్రభుత్వం తప్పించుకోవాలని చూస్తుంది. కాని ఈ విషాద దుర్ఘటనకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యతవహించాలి. 6 తేది 11.50 నిమిషాలకు మసీదు కూల్చివేత మొదలై సాయంత్రం 5.30 వరకు సాగినా, ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి రాజీనామా చేశాక తీరికగా అక్కడి ప్రభుత్వాన్ని రద్దు చేసి రాష్ట్ర పాలన విధించి, మరుసటి రోజు కేంద్ర ప్రభుత్వ బలగాలను అక్కడికి పంపారు. ఆ సమయంలో అక్కడ కనీసం శిథిలాల మట్టి గూడ లేదు. హాట్‌లైన్ పెట్టుకొని వున్న కేంద్ర పరిశీలకుడు 6 గంటల వరకు మాట మాత్రం పలుకలేదు. జిల్లా కలెక్టర్, పోలీస్ సూపరింటెండెంట్ మౌన ప్రేక్షకులైనారు. వారికి విధి నిర్వహణ గుర్తుకు రాలేదు మరి ఉత్తర ప్రదేశ్ పోలీసులైతే కర సేవకులయ్యారు మసీదు ఆనవాళ్లు మాసిపోయిన తరువాత ప్రధాని జాతిని వుద్దేశించి ప్రసంగిస్తూ, మత శక్తులు జాతికి ద్రోహం చేశాయని ప్రకటించారు. అవి ఆ పని చేస్తాయని తెలియదన్నారు. ఎవరిని నమ్మించను ఈ కాకమ్మ కబుర్లు. ఇప్పటికే ఈ ఉపద్రవానికి 700 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. కర్ఫ్యూ నీడల్లో మిలటరీ పదఘట్టనల్లో ప్రజలు ఏ క్షణం ఏమి జరుగుతుందోనని బిక్కు బిక్కు మంటూ కాలం గడుపుతున్నారు.

దాన్ని మసీదు ఎక్స్‌గ్రేషియాగా మళ్లీ మసీదు కట్టిస్తారట. దాని కోసం ఎంత మంది బలి కావాలి? భారతీయ సంస్కృతికి తామే వారసులమని చెప్పుకొనే పార్టీ వారు చేసిన దుశ్శాసన చర్యలు చరిత్రకే కళంకాలు. ముస్లింలు తమ భారతీయతను రుజువు చేసుకొనే తరుణమిదే. దేవాలయాలను పడగొడితే మసీదు మొలవదు. ప్రాణానికి ప్రాణమిచ్చే హిందూ సోదరులను పల్లెత్తు మాట అనకండి. చీటికి మాటికి భారతీయులమైన మనల్ని ఏదో దేశానికి మద్దతు ఇస్తామని వేలెత్తి చూపడం పరిపాటిగా మారిపోయి వుంది. దాన్ని రూపుమాపుకొను జాతీయ వాదుల్లో ముందు నిలవండి. శాంతి, సమైక్యత, సౌభ్రాతృత్వాలకు భారతీయ ముస్లింలు ప్రతీకలని ప్రపంచానికి చాటండి. రాజకీయ బలాబలాల బేరీజు కోసం, మతాల దుర్వినియోగం చేస్తున్న పార్టీలను ఒక కంట కనిపెట్టి ఉండడం మరిచి పోకండి.

- షేక్ కాలేషా సాహెబ్

అల్లూరు.

### మాటలు తప్ప చేతలు లేని శ్రీనివాసులు రెడ్డి

కోవూరు అభివృద్ధి విషయమై శాసన సభ్యులు శ్రీ ఎన్. శ్రీనివాసులు రెడ్డి మాటలు చెప్పడం తప్ప చేతల్లో ఏమీ చేయడం లేదు. రోడ్లు ఎంత అధ్వాన్నంగా వున్నాయో ఆయనకు కనపడలేదా? అతిసార వ్యాధితో అంత మంది చనిపోయినా మాట మాత్రమైనా పరామర్శింపలేదే! కంటి తుడుపుగా మహ జర్ల కార్యక్రమం మాత్రం చేస్తుంటారు. సమస్యలను అర్జీల రూపంలో వ్రాసి అధికార్లను విసిగించడం కంటె అభివృద్ధి సమావేశాలకు హాజరైతే మేలు జరగదా? ప్రజల కోసమే నిత్యం శ్రమిస్తున్నానని చెప్పుకొనే శ్రీనివాసులు రెడ్డి ప్రజల్లో తిరిగి సమస్యలు పరిష్కరిస్తే మంచిది.

— వి. నిరంజన్

నెల్లూరు.

### వైశ్యులకు అన్యాయం

ఆంధ్రప్రదేశ్‌లో ఆర్యవైశ్యులు కోటి మంది వున్నారు. కాని జిల్లా కాంగ్రెస్ కమిటీల్లోగాని, పి.సి.సి. కమిటీలో గాని వీరికి సరైన ప్రాతినిధ్యం లేదు. ఎన్నో సంవత్సరాలుగా వీరు కాంగ్రెస్ పార్టీ అభిమానులుగా కొనసాగుతున్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో వ్యాపార రీత్యా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నారు. పి.సి.సి. అధ్యక్షుడు ఈ విషయాలు గమనించి కమిటీల్లో వైశ్యులకు సరియైన ప్రాతినిధ్యం కల్పించాలి.

— వొమ్మిన సుబ్రహ్మణ్యం

నెల్లూరు


National నిప్పో స్పెషల్

నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరికొత్తగా 'టాప్‌సీల్' తో నాణ్యతకి సంబంధించిన ISI చిహ్నంతో వస్తుంది. టాప్‌సీల్ వున్న మొట్టమొదటి పేపర్ క్లాట్ బ్యాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధిచెందిన మ ట్సుషిట ఎలక్ట్రిక్ – జపాన్ వారి (నేషనల్ పానసోనిక్ ఎలెక్ట్రానిక్స్ ప్రొడక్ట్స్ తయారీ దారులు) సాంకేతిక విధానంతో తయారు చేయబడి, అత్యుత్తమంగా పనిచేస్తుంది. దీర్ఘకాలం మన్నుతుంది.




నిప్పో

ప్రపంచ ప్రసిద్ధి చెందిన జపాన్‌లోని మ ట్సుషిటా ఎలక్ట్రిక్ వారి సాంకేతిక విధానంతో తయారు చేయబడింది.


Edited, Printed and Published by N. Dolendra Prasad at Zamin Ryot Press, Nellore OFFSET Printing at Nayagara Books (Pvt) Ltd.